క్లుప్తంగా

ఉచిత పశు వైద్యశిబిరం
చౌటుప్పల్ : మండల పరిధిలోని గుండ్లబావి, రెడ్డిబావి గ్రామాల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిటి హేమలతచంద్రారెడ్డి, పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి బాబు, వెంకట్‌రెడ్డి, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
చౌటుప్పల్ : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7న (శనివారం) పాదయాత్ర నిర్వహించనున్నట్లు మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ రాజిరెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కన్వీనర్ ఎంవీ. చారి, అంజయ్య, కత్తుల యాదయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, కట్ట దశరథ, విద్యాసాగర్‌రెడ్డి, సామ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేతబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని వినతి
భూదాన్‌పోచంపల్లి : చేనేత బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ చేనేత సెల్ అధ్యక్షుడు అంకం పాండు గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు బోడ దయానంద్, కూరపాటి భాస్కర్, బొమ్మ హరిశంకర్, గుండు ప్రవీణ్, భారత హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి
సంస్థాన్ నారాయణపురం: పొర్లగడ్డతండా నుంచి రంగారెడ్డి జిల్లా బండాలేమూర్ గ్రామానికి తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆ గ్రామ రోడ్డును సీపీఎం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కృష్ణ, వీరయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి
భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం రాంగనగర్ కాలనీలోని డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహ, ప్రదీప్, శ్రీనుపాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం
బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం సర్పంచ్ పూదూరి నవీన్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీర్ల రాజు, దొంతుల నవనీత, కొక్కొండ నరేందర్ రెడ్డి, వెంకట లక్ష్మి, మాందాల స్వామి, రమేష్ గౌడ్, నారయణ రెడ్డి, ఆంజనేయులు, పోశంరెడ్డి, నరేష్, కరుణాకర్, ప్రసాద్, జహంగీర్, భాగ్య పాల్గొన్నారు.

ట్యాంకు నిర్మాణ పనులు..
రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో హెచ్‌పీసీఎల్ సహకారంతో నిర్మించనున్న రెండు లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ అంతటి పద్మారమేష్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ముక్కాముల వెంకటశ్రీకాంత్, ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అయ్యపురెడ్డి, రాజశేఖర్, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్యయాదవ్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ అమలు చేయాలి
మోటకొండూర్: మోటకొండూర్ మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డును మార్కెట్ యార్డుగా మారుస్తామని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసరి తిరుమల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తండ కృష్ణగౌడ్, చిర్ర రవీందర్, సీస మల్లేష్‌గౌడ్, పాండురంగారెడ్డి, గాజుల బాలరాజుగౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డిలు అందజేశారు. అదేవిధంగా పీసరి మోహన్‌రెడ్డి, గిరిబోయిన మల్కయ్య, పన్నాల సుధాకర్‌రెడ్డిలకు మంజూరైన సీఎం రిలీఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, బొట్ల యాదయ్య, నాగమణి, పన్నాల నవీన్ రెడ్డి, ఆడెపు విజయ, ఎండీ బురాన్, పన్నీరు భరత్, మధు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ
గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2013–14 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం క్రీడా సామగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు, పూర్వ విద్యార్థి ఎండీ.షర్ఫొద్దీన్, భాస్కర్, భిక్షం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ
మోత్కూరు : ఈ నెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే హెచ్ (143) రాష్ట్ర ద్వితీయ మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, జిల్లా నాయకుడు శ్రీకాంత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు క్లెం సంపత్, గుండ్ల వెంకటేష్, బోదానపు నరేందర్, గడ్డం చంద్రం, మల్లేష్, రేగోటి పాండురంగం, నగేష్, వెంకట్, వారాల రాఖేష్, చిన్నం వెంకన్న పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- కంకరతేలి గుంతలమయంగా మారిన రహదారులు
- మరికొన్ని గ్రామాలకు మట్టి రోడ్లే దిక్కు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు


కంకర తేలిన పెద్దకందుకూరు–యాదగిరిగుట్ట రోడ్డు


దాతర్‌పల్లి - యాదగిరిగుట్ట రోడ్డు ఇలా..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. అడుగడుగునా గంతలు ఏర్పడి కంకర తేలడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. మండలంలోని పెద్దకందుకూరు–యాదగిరిగుట్ట వరకు ఉన్న బీటీ రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ప్రభుత్వం రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో పెద్దకందుకూరు గ్రామ సర్పంచ్ బీమగాని రాములు భిక్షాటన చేసి గుంతలమయంగా మారిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. యాదగిరిగుట్ట–గౌరాయపల్లి బీటీరోడ్డు సైతం అధ్వానంగా తయారవడంతో గౌరాపల్లి, మసాయిపేట, సైదాపురం గ్రామాలతో పాటు రాజపేట మండలాల నుంచి యాదాద్రికి వచ్చే భక్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బీటీ రోడ్డు మరమ్మతులు ప్రభుత్వం రూ.8 కోట్ల 20 లక్షలు మంజూరు చేసినా ఇంకా మరమ్మతులు పనులు పూర్తి కాలేదు. మండలంలోని వంగపల్లి గ్రామం నుంచి మోటకొండూర్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారి, యాదగిరిగుట్ట– దాతర్‌పల్లి గ్రామం వరకు గల బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

శంకుస్థాపనకే పరిమితం..
మండలంలోని కాచారం గ్రామ పరిధి నుంచి కుమ్మరి గూడెం, యాసోజిగూడెం, వయా బాహుపేట, తాళ్లగూడెం వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం రూ. 2 కోట్ల 89 లక్షలు మంజూరు చేసింది. గత ఏడాది జనవరి 9న ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ ఈ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి



కుమ్మరిగూడెం, యాసోజిగూడెం గ్రామాలకు మట్టి రోడ్డు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డంతా వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారింది. రాత్రి సమయంలో తలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– పొర్లెళ్లి పెద్దులు,కుమ్మరిగూడెం

మరమ్మతులు చేపట్టాలి



పెద్దకందుకూరు–యాదగిరిగుట్ట బీటీ రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి ప్రయాణిస్తుంటాం. ఈ మార్గం రాత్రి వేళల్లో గుంతలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వేడుకుంటున్నాం.

– కోల మహేష్ గౌడ్, రామాజీపేట

ఇబ్బందులు పడుతున్నాం



వంగపల్లి నుంచి మోటకొండూర్ వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. నిత్యం ఈ రోడ్డుపైన వివిధ పనుల కోసం వంగపల్లి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– గాజుల రవికుమార్, మహబూబ్‌పేట

గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట


మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

గుండాల : తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు పెద్ద పీట వేస్తుందని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వంగాల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువకుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యువకులు జట్టుగా ఏర్పడి గ్రామాల్లో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతోనే స్నేహ భావం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల అబ్బులు, ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, ప్రజా ప్రతినిధులు దార సైదులు, పొన్నగాని మహేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్, జక్కుల భిక్షమయ్య, ఇమ్మడి దశరథ గుప్తా, వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, డైరెక్టర్ వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం


బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

తుర్కపల్లి: రైతుబంధు నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్టే చేస్తూ రైతుల ఖాతాను హోల్డ్‌లో పెట్టించి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అన్నారు. రైతుల ఖాతాలు హోల్డ్‌లో పెట్టిన మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల సైదులు, ఆకుల రమేష్, మాలోత్ రమేష్ నాయక్, బొల్లు నరసింహ యాదవ్, నరసింహులు, స్వరూప, బానోత్ నరేందర్ నాయక్, శత్రు నాయక్, జక్కుల వెంకటేష్ యాదవ్, నరసింహ నాయక్, రామచంద్రం, మల్లేష్, గోని కృష్ణ, గట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత
తుర్కపల్లి: మండలంలోని ముల్కపల్లి గ్రామానికి చెందిన మర్యాల ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును ప్రభుత్వ విఫ్ గొంగిడి సునితమహేందర్‌రెడ్డి గురువారం మృతుడి భార్య కవితకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నర్సింహులు, రహెమద్‌షరీఫ్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు మల్లప్ప, ఆంజనేయులు, భాస్కర్ నాయక్, బద్దునాయక్, హరినాయక్ పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


ఆలేరు : కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్కీం వర్కర్లు

భూదాన్‌పోచంపల్లి : స్కీమ్‌వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
రామన్నపేట : స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు డిమాండ్ చేశారు. గురువారం మునిపంపులలో జరిగిన ఆశవర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశవర్కర్లకు రూ.26వేల వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో దుర్క నర్సింహ, నకిరేకంటి రాము, సుమలత, సునీత, అనిత, శోభ, మమత, జానకి తదితరులు పాల్గొన్నారు.
తుర్కపల్లి: స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడారు. స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. శుక్రవారం నిర్వహించనున్న నిరసనను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, ఆశ వర్కర్లు బాలమణి భాగ్యలక్ష్మి, వరమ్మ, వరలక్ష్మి అంజమ్మ, మంజుల వనజమ్మ లత సుప్రజ పాల్గొన్నారు.
ఆలేరురూరల్ : స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బోడ భాగ్య, పట్టణ కన్వీనర్ రమేష్ అన్నారు. ఈ నెల 6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంతోష, లక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర


మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): పంచాయతీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులను సీఎం కేసీఆర్ మాయం చేస్తున్నారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, సర్పంచ్ దయ్యాల రాజు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి ఉప్పలయ్య, సిద్దులు, పోతగాని మల్లేశం గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు

సంక్షిప్త వార్తలు

నూతన కమిటీ ఎన్నిక
మోత్కూరు : మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల మండలాల కేబుల్ టీవీ ఆపరేటర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎం.డీ సలీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా జి. అంజిరెడ్డి, అధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కృష్ణ, కె.శ్రీను, సహాయ కార్యదర్శులుగా నవీన్, వై.స్వామి, కోశాధికారిగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా నవీన్, యాదగిరి, వీరస్వామి, జగన్, మురళీ, ఎలేందర్‌లను ఎన్నుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి, కొముురయ్య, శ్రీహరి, యాదగిరి, చంద్రమౌళి ఉన్నారు.

జాంబవ సేన కమిటీ ఎన్నిక
రామన్నపేట : మండలంలోని వెల్లంకి జాంబవ సేన నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నకిరేకంటి రవీందర్, ప్రధానకార్యదర్శిగా బర్ల గణేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లింగస్వామి, సంజీవ, దేవేందర్, సుభాష్, నాగరాజు, మహేష్, రాజేష్ పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్ మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ కమిటీ..
భూదాన్‌పోచంపల్లి : ఫస్ట్ ఎయిడ్ మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండ సోమయ్య, కార్యదర్శి పీసర్ల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పొట్టబత్తిని విఠల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూరెపల్లి ప్రమోద్, ఉపాధ్యక్షుడిగా గండం అశోక్, కలందాస్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా బస్వారెడ్డి, సహాయ కార్యదర్శిగా బాసబాలరాజు, కోశాధికారిగా సీత భాస్కర్, కన్వీనర్‌గా సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశం, సలహాదారులుగా రాములు, రాఘవేందర్, కార్యవర్గ సభ్యులుగా మహేశ్, సిద్దు, యాదగిరి, నర్సింగ్ రావు, ఉపేందర్, మంగ ఎన్నికయ్యారు.

కలెక్టర్‌కు వినతి
భువనగిరిటౌన్ : వైద్యశాఖలో ఇచ్చిన 40పోస్టుల భర్తీకి గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కలెక్టర్ పమేలా సత్పతికి గురువారం వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మమ్మద్ అతహార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సోహైల్, రాకేష్, మాజీద్, వసీం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ
ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామంలో దూడల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉప్ప సర్పంచ్ కంతి మహేందర్, రామ్‌నర్సయ్య, మహేందర్ పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా మామ సకినాల వెంకటేష్ ఇటీవల మృతి చెందాడు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, జహంగీర్, సర్పంచ్ నగేష్ ఉన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి
రామన్నపేట : మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రవికుమార్, లలిత, శ్రీవాణి, శ్రీలత, విజయ్, సైదులురెడ్డి, సేవాసాధు, రవి పాల్గొన్నారు.

వేతనం చెల్లించాలని ధర్నా
భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్మికుడు ఇండ్ల శంకర్‌కు సంబంధించిన వేతనం ఇవ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీలం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ప్రగతి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద వాటర్ సప్లయ్ సిబ్బంది చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జనగాం కవితనర్సింహా, బాలరాం పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత
వలిగొండ : మండలకేంద్రంలో 7, 8, 9 తేదీల్లో ఎఫ్ఎసీఏ యూత్ క్లబ్ (ఫ్రెండ్స్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడోత్సవాలకు రావాలని కోరుతూ గురువారం యూత్ క్లబ్ సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, వెంకటపాపిరెడ్డి, ఉపేందరోబోస్, సత్యనారాయణరెడ్డి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యం


రాజాపేట : మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

రాజాపేట : బీజేపీతోనే దేశంలో సుస్థిరపాలన సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, పరకాల మాజీ ఎమ్మెల్యే ములుగు భిక్షపతి అన్నారు. గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7న ఆలేరులో నిర్వహించనున్న వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్లెం రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పడాల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, పాలచైర్మన్ గాండ్ల నర్సింగరావు, నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల మురళీధర్ రెడ్డి, మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, పెంట నాగరాజు, బిళ్లకుదురు బాలయ్య, పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, యువమోర్చా మండల అధ్యక్షుడు బూర్గు శేఖర్ రెడ్డి, గుర్రం విద్యాసాగర్, బెడిదే కృష్ణ, చిగుళ్ల బీరయ్య, చింతం వేణు, జెన్న సిద్ధులు, కొన్నె విజయ్, కోయ ఉపేందర్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి
తుర్కపల్లి: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆలేరు పాలక్, పరకాల మాజీ శాసన సభ్యుడు ములుగురి భిక్షపతి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7న బూత్ స్థాయి నాయకులతో నిర్వహించనున్న వర్చువల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పెంటయ్య, రమేష్‌నాయక్,సైదులు, రమేష్, రామచంద్రం, నర్సింహులు,స్వరూప, నరేందర్‌నాయక్, వెంకటేశం, మ ల్లేశం, క్రిష్ణ, అనిల్, పాండు, భాస్కర్‌నాయక్, శ్రీని వాస్‌నాయక్, నర్సింహనాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలంగాణలో ఎగిరేది బీజేపీ జెండానే
బొమ్మలరామారం : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది బీజేపీ జెండానే అని పార్టీ రాష్ట్ర నాయకులు, పరకాల మాజీ ఎమ్మెల్సీ మొగులూరి భిక్షపతి, నియోజక వర్గ ప్రబరి క్లెం రవీందర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, జగ్గర్ల ఆనంద్ గౌడ్,ఆరే కుమార్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి,రంగారామాగౌడ్, రశి శంకర్, భూపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్, వెంకటేష్, ధన లక్ష్మి పాల్గొన్నారు.

వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి
వలిగొండ : ఈ నెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షతన జేపీ నడ్డా నిర్వహించనున్న వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మాసన్నగారి బాలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7 న భువనగిరిలో నిర్వహించనున్న సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో చిక్క కృష్ణ, దంతూరు సత్తయ్య, నర్ల నర్సింగ రావు, సీఎస్ రెడ్డి, సుధాకర్, అనిల్ కుమార్, శ్రీరాములు, కనతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్ పాల్గొన్నారు.
చౌటుప్పల్ : ఈ నెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా నిర్వహించే పోలింగ్ బూత్ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాల నాయకులతో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మునుగోడు ప్రభారి అంజయ్య యాదవ్, ఖమ్మం ఇన్‌చార్జ్ కడగంచి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, నారాయణయాదవ్, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, రమనగోని శంకర్, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, సురేందర్‌రెడ్డి, విక్రమ్, రాజశేఖర్‌రెడ్డి, భిక్షమాచారి, శ్రీధర్‌బాబు, రవి, వెంకటేశం, జంగయ్య, యాదయ్య, జంగయ్య, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత
చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన ఊదరి లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం మండలంలోని పంతంగి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 2001–02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 74వేలను అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, లింగారెడ్డి, రాజు లింగస్వామి, పరమేష్, ఉపేందర్‌రెడ్డి, మహేందర్, లింగస్వామి, రమణ, మంజుల, కల్పనారెడ్డి, శ్రీకాంత్‌రెడి ఉన్నారు.
మోటకొండూర్: మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల భవాని ఉన్నత చదువుల కోసం అదే గ్రామానికి చెందిన సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్‌గౌడ్ గురువారం రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పైళ్ల సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ శర్మ, వెంకన్న, యాదగిరి, రామచందర్ ఉన్నారు.
మోత్కూరు : మోత్కూరులో జర్నలిస్టు గుంటి అయిలయ్య తండ్రి గుంటి రామనర్సయ్య ఇటీవల మృతి చెందాడు. ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగితాల నర్సిరెడ్డి, ఎస్.ఎన్.చారి, జహంగీర్, సోంబాబు, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.
గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన నిరుపేద సిద్దేపురం బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5 వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, సర్పంచ్ జె.భిక్షమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ
వలిగొండ : మదర్ డైరీ ఆధ్వర్యం లో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీఖర్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, పాండు ఉన్నారు.
మోటకొండూర్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధుసుదన్, ఉమాశేఖర్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొత్త మహాదేవ రెడ్డి, తహసీల్దార్ జ్యోతి, ఎస్సై మధుసూదన్, ఎంపీడీఓ వీరస్వామి పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి
ఆలేరు : ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్ అన్నారు. ఆలేరులోని టీఎన్‌జీఓ భవన్‌లో గురువారం న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా నర్సింహా రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా నర్సింహా రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీరబోయిన రాజయ్య, సంచు యాకూబ్, సీత, మాధవి, పద్మ, శశిరేఖ, ఉమామహేశ్వరి, పద్మ, శ్రీహరి, రాఘవరెడ్డి, సాదుల శ్రీకాంత్, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం
భూదాన్‌పోచంపల్లి : యోగాతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ప్రతినిధులు నర్సింహాచారి, లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణ కేంద్రంలో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన యోగా శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బోధిధర్మ యోగ, హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య, ఆర్గనైజర్ మంగళపల్లి రాజారమేశ్, ప్రతినిధులు నల్ల నాగేశ్, చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి, మల్లేశ్, రామకృష్ణ, రామనాథం, పరమేశ్, బాలనర్సింహ, కొయ్యడ లింగస్వామి, చక్రపాని, సైకిలాబ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం
ఆలేరురూరల్ : మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీలో 11,12 వార్డులో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, కౌన్సిలర్లు జూకంటి శ్రీకాంత్, శ్రీకాంత్, బేతిరాములు, వెంకటేష్, నర్సింహులు, శ్రీకాంత్, అనిల్, ఉప్పలయ్య, శ్రవణ్, సంపత్, సంతోష్, శంకర్, బాలయ్య, మహేందర్ పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం పరిశీలన
సంస్థాన్ నారాయణపురం: మండలంలోని లింగవారిగూడెం గ్రామంలోని నర్సరీ, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, చెత్త డంపింగ్ యార్డులను ఎంపీడీఓ రాములు గురువారం పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయాలి
మోటకొండూర్: ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయాలని జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో టీఎల్ఎం మండల స్థాయి మేళాలో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వీరస్వామి, ఎస్ఐ మధుసూదన్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రఘురాంరెడ్డి, అశోక్‌రెడ్డి, గడసంతల మధుసూదన్, సామ సత్తిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులుగా విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బాలిక గురుకుల పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పాఠాలను బోధించి ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు.